# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 28.05.2025 | 24 క్యారెట్లు 89,787.00 | కిలో వెండి 1,07,658.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:207

www.vishalabharati.com




జూన్‌లో సాధారణం కంటే

## అధిక వర్షపాతం

- 108 శాతానికి మించి సగటున 166.9 మిల్లీమీటర్ల వర్షపాతం
- ఈశాన్య, ఉత్తర భారతంలో సాధారణం కంటే తక్కువ వర్షా లు
- ఇప్పటికే దేశంలోకి నైరుతి రుతుపవనాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశంలో జూన్లో సాధారణానికి మించి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. ఫలితంగా ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉంటాయని తెలిపింది. జూన్లో దేశవ్యాప్తంగా 108 శాతానికి మించి సగటున 166.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భూ శాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి రవిచంద్రన్ వెల్లడించారు. ఎక్కువ ప్రాంతాల్లో సాధారణం, అంతకు మించిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని కొన్ని

..మిగతా 2 లో

# భూభారతి పేద రైతులకు చుట్టం

### జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి



- ఇందిరమ్మ ఇళ్లలలో కొత్త టెక్నాలజీని వాడాలి
- ఈ నెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలి
- ధాన్యం సేకరణ దాదాపు 90 శాతం పూర్తి
- 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం
- మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు
- నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి
- మంత్రులు, అధికారులతో సీఎం పలు అంశాలపై సమీక్ష

భూభారతి పేద రైతులకు చుట్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

“ అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంత్రులు, అధికారులతో సీఎం పలు అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలు పర్యవేక్షించాలని తెలిపారు.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మండల స్థాయిలో ధరల నియంత్రణకు కమిటీలు వేయాలని ఆదేశించారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని, ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని, దీనికి సంబంధించిన పూర్తి నివేదికను జూన్ 1కి అందించాలని దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ దాదాపు 90 శాతం పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు

..మిగతా 2 లో

## రిజర్వేషన్లు పేదల హక్కు

### రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ బీజేపీలు పోరాటం

- హిందుత్వ ప్రాజెక్ట్ పునాదులు
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల చరిత్రను తుడిచివేయడమే
- 90 శాతం చరిత్ర మన పుస్తకాలలో ఎందుకు లేదు? .
- విద్య, రాజకీయాల నుంచి దూరంగా ఉంచడానికే ఉద్దేశపూర్వక కుట్ర
- నాట్ ఫౌండ్ సూటబుల్ అనేది ఇప్పుడు మనువాదం కొత్తరూపం
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీ సర్కార్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులను విద్య, రాజకీయాల నుంచి దూరంగా ఉంచడానికే ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా (నాట్ ఫౌండ్ సూటబుల్) ప్రకటిస్తున్నారని ఆరోపించారు. అర్హత కలిగిన అభ్యర్థులను అనర్హులు అని

..మిగతా 2 లో



## భారీగా హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలు

- 11 హైకోర్టుల 21 మంది న్యాయమూర్తుల బదిలీలు
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు
- సిజెఐ జస్టిస్ బి. ఆర్. గవాయ్ అధ్యక్షతన కొలీజియం ప్రతిపాదనలు

2 లో



## ఉగ్రవాదం... పాక్ యుద్ధ వ్యూహం

### భారత్ ఆ వ్యూహాన్నీ గట్టిగా బదులిచ్చాం

- ఉగ్రవాదుల అంత్యక్రియలను పాక్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో చేసింది
- వారి 9 స్థావరాలను కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం
- 1947లో భారత్ ను మూడు ముక్కలుగా చేశారు.
- గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్లో ప్రధాని మోదీ రోడ్ షో
- త్రివర్ణ పతకాలతో స్వాగతం

2 లో

పాలకుర్తికి 200 కోట్లతో

## ఇంటిగ్రేటెడ్ స్కూల్

- ఫలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి
- సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



పాలకుర్తి,విశాలభారతి:

పాలకుర్తి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక

..మిగతా 2 లో



## మందకృష్ణకి పద్మ శ్రీ

- ద్రౌపదీ ముర్ము విశేష సేవలందించిన పలువురికి పురస్కారాలను ప్రదానం
- నటి శోభనకు పద్మభూషణ్ ప్రదానం
- కేంద్ర ప్రభుత్వం మొత్తం 139 మందికి పద్మ అవార్డులను ప్రకటన

4 లో

వన మహోత్సవం...

## సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి

- ఫారెస్టు తదితర శాఖలతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ రివ్యూ.
- రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం
- ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలి
- పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి ప్రోత్సాహకాలు
- గత అనుభవాల ఆధారంగా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న

..మిగతా 2 లో

## జూన్ 2న కవిత కొత్త పార్టీ





- ఆమె పార్టీ పెడితే పక్క రాష్ట్రం మాదిరే ఇక్కడ కూడా
- ప్రజలు పదేళ్ల తర్వాత మంచి గుణపాఠం ఇచ్చారు
- పదేళ్లు పూలే విగ్రహం పెట్టడానికి చేతకాలేదా
- దేవుడు దెయ్యం ఎందుకయ్యాడు..?
- బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యే ప్రయత్నాలు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కల్వకుంట్ల ఇంట్లో నుంచి మరో పార్టీ పుట్టుకొస్తుందని, జూన్ 2న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ పెడితే పక్క రాష్ట్రం మాదిరే ఇక్కడా జరుగుతుందని రఘునందన్‌రావు జోస్యం చెప్పారు. ఈ రాష్ట్రంలో దేవుళ్లు ఉన్నారా? దెయ్యాలు ఉన్నాయా? అనే లేనిపోని పంచాయతీలను

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
28.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily


## పాలకుర్తికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

**తరువాయి భాగం:** ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కృషి ప్రధానంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ.....పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి.పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది.ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం.ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రాంత ప్రజలు,తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ప్రాజెక్టుకు గట్టి స్వాగతం పలుకుతూ, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# GENERAL NEWS



## భూభారతి పేద రైతులకు చుట్టం

**తరువాయి భాగం**

వేస్తున్నామని గుర్తు చేశారు. రుతుపవనాలు 15 రోజుల ముందుగా రావడంతో మిగిలిన ధాన్యం సేకరణ ఇబ్బందిగా మారిందని, చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయని అన్నారు. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారని, కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలని, వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలని, తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండని సూచించారు. అవసరమైతే లోకల్ గోడౌన్స్ అద్దెకు తీసుకోవాలని అన్నారు. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని, సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టాలని సీఎం సూచించారు.

## రిజర్వేషన్లు పేదల హక్కు

**తరువాయి భాగం**

తిరతిరస్కరించేస్కరించే పద్ధతి మనువాదం తాలుక కొత్త రూపమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్లో ట్వీట్ పోస్ట్ చేశారు. "నాట్ ఫౌండ్ సూటబుల్ అనేది ఇప్పుడు మనువాదం కొత్త రూపం. ఎస్సీ, ఎస్టీ, అంబేడ్కర్ ఓబీసీల అర్హులైన అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా ప్రకటిస్తున్నారు. తద్వారా వారిని విద్య, రాజకీయం నుంచి దూరం చేస్తున్నారు. సమానత్వానికి సాధనంగా అంబేడ్కర్ తీసుకొచ్చిన విద్య అనే ఆయుధాన్ని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోంది. దిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ల రిజర్వ్డ్ పోస్టులలో 60 శాతానికి పైగా, అసోసియేట్ ప్రొఫెసర్ల రిజర్వ్డ్ పోస్టులలో 30 శాతానికి పైగా ఖాళీలు ఉన్నాయి. వాటిని ఖాళీగా ఉంచారు. ఇక్కడే కాదు. ప్రతిచోటా అదే కుట్ర జరుగుతోంది. ఐఐటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి. ఎన్ఎఫ్ఎస్ పేరుతో కేంద్రం రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయానికి ద్రోహం చేస్తోందని అన్నారు

రిజర్వేషన్లు పొందడం అనేది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కు అని రాహుల్ పేర్కొన్నారు. "నేను డీయూఎస్ యూ విద్యార్థులతో మాట్లాడాను. ఇప్పుడు మనమందరం కలిసి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్ వ్యతిరేక చర్యలకు రాజ్యాంగ శక్తితో సమాధానం ఇద్దాం. హిందూత్వ ప్రాజెక్ట్ పునాదులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల చరిత్రను తుడిచివేయడమే. 90 శాతం చరిత్ర మన పుస్తకాలలో ఎందుకు లేదు? మన బుక్స్ లో 10 శాతం చరిత్ర మాత్రమే ఎందుకు ఉంది?. ఉదాహరణకు మన హిస్టరీ బుక్స్ లో 3,000ఏళ్లుగా దళితులను అంటరానివారిగా చూశారని, వారిని గౌరవించలేదని, మన సమాజంలో వారికి స్థానం ఇవ్వలేదని ఎందుకు లేదు?." అని రాహుల్ ప్రశ్నించారు. దిల్లీ యూనివర్సిటీని సందర్శించిన రాహుల్

మే 22న రాహుల్ గాంధీ దిల్లీ యూనివర్సిటీని సందర్శించారు. విశ్వవిద్యాలయం నార్త్ క్యాంపస్ లో పలువురు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యాపరమైన సమస్యలపై వారితో చర్చించారు. అయితే, రాహుల్ అకస్మిక పర్యటనపై దిల్లీ యూనివర్సిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎటువంటి సమాచారం లేకుండా విశ్వవిద్యాలయానికి వచ్చేశారని పేర్కొంది. ఇలా రెండో సారి చేశారని ఓ ప్రకటనను విడుదల చేసింది.

## భారీగా హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలు

- **11 హైకోర్టుల 21 మంది న్యాయమూర్తుల బదిలీలు**
- **సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు**
- **సిజెఐ జస్టిస్ బి. ఆర్. గవాయ్ అధ్యక్షతన కొలీజియం ప్రతిపాదనలు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశంలో 11 హైకోర్టులకు చెందిన 21 మంది న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ అధ్యక్షత జరిగిన సుప్రీంకోర్టు కొలీజియం సమావేశంలో ఈ ప్రతిపాదనలు చేశారు. కొలీజియం ఈ ప్రతిపాదలను కేంద్రానికి పంపింది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత ఈ బదిలీలు అమల్లోకి వస్తాయి. కొలీజియం చేసిన ప్రతిపాదనల్లో ఏపీ, తెలంగాణకు చెందిన న్యాయమూర్తులు కూడా ఉన్నారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మరోసారి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి ప్రతిపాదన చేసింది. కర్ణాటక హైకోర్టు నుంచి ఇద్దరు, పట్నా హైకోర్టు నుంచి ఒకరిని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత, జస్టిస్ లలితను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డిని కూడా తెలంగాణ హైకోర్టుకు పంపాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ హైకోర్టులో ఉన్న జస్టిస్ సుజల్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. జస్టిస్ సుజల్ పాల్ తెలంగాణ హైకోర్టు నుంచి కోల్‌కతా హైకోర్టు బదిలీలు అయ్యారు.

**సిఫార్సు చేసిన న్యాయమూర్తుల జాబితా ఇదే**

జస్టిస్ సుజల్ పాల్ తెలంగాణ హైకోర్టు నుంచి కోల్‌కతా హైకోర్టు

జస్టిస్ వి.కామేశ్వర్ రావు - కర్ణాటక హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు

జస్టిస్ జమీర్ గుహవాటి హైకోర్టు నుంచి కోల్‌కతా హైకోర్టు

జస్టిస్ మానస్ రంజన్ పాఠక్ హైకోర్టు నుంచి ఒడిశా హైకోర్టు

జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే బాంబే హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు

జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రా అలహాబాద్ కోర్టు నుంచి పంజాబ్‌హర్యానా హైకోర్టు

జస్టిస్ సుమన్ శ్యామ్ గుహవాటి హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు

జస్టిస్ సంజీవ్ ప్రకాష్ శర్మ పంజాబ్ హర్యానా హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టు

జస్టిస్ వివేక్ చౌదరి అలహాబాద్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు

జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కేరళ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్

జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మద్రాస్ హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టు

జస్టిస్ బట్టు దేవానంద్ మద్రాస్ హైకోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

జస్టిస్ ఓం ప్రకాష్ శుక్లా అలహాబాద్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు

జస్టిస్ చంద్రశేఖర్ రాజస్థాన్ హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు

జస్టిస్ సుధీర్ సింగ్ పంజాబ్ హర్యానా హైకోర్టు నుంచి పాట్నా హైకోర్టు

జస్టిస్ అనిల్ ఖేత్రపాల్ పంజాబ్ హర్యానా హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు

జస్టిస్ అరుణ్ కుమార్ మోంగా రాజస్థాన్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు

జస్టిస్ జయంతి బెనర్జీ అలహాబాద్ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్టు.

జస్టిస్ సి. సుమలత కర్ణాటక హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టు

జస్టిస్ లలిత కన్నెగంటి కర్ణాటక హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టు

జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్ రెడ్డి పాట్నా హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టు

## ఉగ్రవాదం... పాక్ యుద్ధ వ్యూహం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాకిస్థాన్ ఆచరిస్తున్న ఉగ్రవాదం ఉద్దేశపూర్వక యుద్ధ వ్యూహమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ ఆ వ్యూహాన్ని తిప్పికొట్టడానికి గట్టిగా బదులిస్తుందని స్పష్టం చేసారు. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ముష్కరుల అంత్యక్రియలను పాక్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించిందని మోదీ దుయ్యబట్టారు. ఉగ్రవాదుల శవపేటికలపై పాక్ జాతీయజెండా కప్పటంతోపాటు సైన్యం సెల్యూట్ చేసినట్లు తెలిపారు. అందువల్ల పాక్ భూభాగం నుంచి జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు పక్కా పథకం ప్రకారం వ్యూహాత్మకంగా చేస్తున్న యుద్ధమని ప్రధాని మోదీ ఆరోపించారు. గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు మాట్లాడారు. ఉగ్రవాదాన్ని ఇప్పటివరకు పరోక్షయుద్ధం అనేవారం. మే 6తర్వాత నాటి దృశ్యాలు చూసిన తర్వాత దీన్ని పరోక్ష యుద్ధం కాదని అర్థమైంది. అందుకు కారణం ఉంది. ఉగ్రవాదుల 9 స్థావరాలను గుర్తించి కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం చేయటం జరిగింది. ఈసారి కెమెరాలు కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఎందుకంటే మనవారే ఎవరైన సాక్ష్యం అడిగితే ఇవ్వటానికి. ఇప్పుడు మనం సాక్ష్యాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా అక్కడివారే ఇస్తున్నారు' అని ప్రధాని మోదీ అన్నారు. 1947లో జరిగిన దేశ విభజన గురించి ప్రధాని మోదీ మాట్లాడారు. '1947లో భారత్ను మూడు ముక్కలుగా చేశారు. అదే రోజు రాత్రి కశ్మీర్ పై మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. ఉగ్రవాదుల సాయంతోనే కశ్మీర్లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ స్వాధీనం చేసుకుంది. సర్దార్ పటేల్ సలహాలను అంగీకరించి, ఆ రోజే ఉగ్రవాదలను చంపిఉంటే భారత్లో గత 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలు ఉండేవి కాదు. శరీర ఆరోగ్యం ఎంత బాగున్నా ఒక ముల్లు గుచ్చుకుంటే చాలు ఎప్పుడూ నొప్పి కలుగుతూనే ఉంటుంది. మేం ఆ ముల్లును తొలగించాలని నిర్ణయించుకున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు.



**త్రివర్ణ పతకాలతో స్వాగతం**

అంతకుముందు ప్రధాని నరేంద్రమోదీ గాంధీనగర్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో ప్రధానిని అభినందించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాజ్‌భవన్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో మహాత్మామందిర్ వరకు సాగింది. రోడ్డు పొడవునా వేలాదిగా బారులుతీరున ప్రజలు త్రివర్ణ పతకాలతో ప్రధానికి స్వాగతం పలికారు. రెండ్రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో చేపట్టిన రోడ్‌షో నాల్గోది. నిన్న వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లో ప్రధాని రోడ్‌షో నిర్వహించారు. గతనెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ తర్వాత తొలిసారి సొంతరాష్ట్రానికి వెళ్లిన ప్రధాని మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

## జూన్‌లో సాధారణం కంటే అధిక వర్షపాతం

**తరువాయి భాగం**

ప్రాంతాలు, ఈశాన్య, ఉత్తర భారతంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని చెప్పారు. వర్షాలు కురవడం వల్ల వాయువ్య, ఈశాన్య రాష్ట్రాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉంటాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహోపాత్ర తెలిపారు. మధ్య భారత్ మినహా కొన్ని ప్రాంతాల్లో సాధారణానికి మించి కూడా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సీజన్‌లో మధ్య, దక్షిణ భారతంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాపాతం నమోదవుతుందని వెల్లడించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు దేశంలో సుమారు 106శాతంతో 87 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అవుతుందని అంచనా వేశారు. ఈ సమయంలో 96 శాతం నుంచి 104 శాతం వర్షపాతం నమోదు కాగా, 50 ఏళ్ల సగటును 87సెంటీ మీటర్లను సాధారణంగా నిర్ధరించామని చెప్పారు. ఈ వర్షాకాలంలో సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ముఖ్యంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిశా ప్రాంతాల్లో ఎక్కువ వర్షాలు పడతాయని తెలిపింది. పంజాబ్, హరియాణా, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. లద్ధాఖ్, ఈశాన్య రాష్ట్రాలు, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, బంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉంటుందని ఆయన అంచనా వేశారు. కాగా ఇప్పటికే నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. వాస్తవానికి జూన్ 1న కేరళను తాకనుండగా ఈ సారి కాస్త ముందుగా మే 24 నే ప్రవేశించాయి. ముంబయిని సైతం 16 రోజుల ముందుగానే పలకరించాయి.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ

**తరువాయి భాగం**

నడుస్తున్నాయి. దేవుడు దెయ్యం ఎందుకయ్యాడు? పదేళ్లు సీఎంగా చేసినప్పుడు దేవుడు ఎందుకయ్యాడు? అని ఆయన కవితను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు భావించి పదేళ్ల తర్వాత మంచి గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చోపెడితే ఇప్పుడు ఒకరినొకరు తిట్టుకున్నట్టు చేసుకుంటున్నారని బీజేపీ ఎంపీ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో గ్రూప్ పంచాయతీలు పెట్టుకుంటున్నారని, తండ్రికి, కూతురుకు మధ్యవర్తులు ఎందుకున్నారని ప్రశ్నించారు. నాయకులకు తండ్రి, కుమారుడు, అల్లుడు ఎవరికీ పడకపోతే కుమార్తె దగ్గరికి పోయే విధంగా కొత్త కుంపటి పెడుతున్నారని, చెల్లి కవిత మెంటల్గా ఫిక్స్ అయిందని సొంత ఎజెండా పెట్టుకుందామని, అక్క షర్మిల చేసినట్లు పాదయాత్ర చేద్దామని ఓ కొత్త పార్టీ కోసం ఆమె డిసైడ్ అయినట్టు కనిపిస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. జూన్ రెండో తేదీన కవిత కొత్త పార్టీ పెట్టె ఆలోచన కనిపిస్తుందని ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేళ్లు పూలే విగ్రహం పెట్టడానికి చేతకాని వారే బీఆర్ఎస్ నాయకులని అన్నారు. అన్నా చెల్లెలు కొత్త పార్టీ పెట్టుకుంటే పక్క రాష్ట్రంలో ఏం జరిగిందో చూసామని, ఇక్కడా అదే జరుగుతుందని రఘునందన్ రావు పేర్కొన్నారు. షర్మిల అక్క పాదాల మీదే నడిచే యాత్ర పాదయాత్ర అని ఇక్కడ కూడా అలానే ఉంటుందని అన్నారు. సామాజిక తెలంగాణలో మహిళలకు అన్యాయం జరిగిందని చెల్లి కవిత మాట్లాడితే బాధగా ఉందన్నారు. తండ్రి కేసీఆర్ క్యాబినెట్లోకి మహిళలను తీసుకోకపోతే తనకు ఎంపీ పదవి వద్దు అని చెల్లి కవిత కేసీఆర్కు చెప్పినట్టు తాను ఎక్కడా చూడలేదని, ఒక బీసీ బిడ్డ అయిన ఈటల రాజేందర్ను అర్ధరాత్రి మంత్రి పదవి నుంచి తొలగించి తప్పుడు కేసులు పెట్టినప్పుడు, ఇది మంచి పద్ధతి కాదని ఆమె ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. అనంతరం వెంకటాయపల్లిలో పోస్ట్ ఆఫీసును ప్రారంభించి ఖాతాబుక్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## వన మహోత్సవం... సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి

**తరువాయి భాగం**

లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది...ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటవీ, ఇతర శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుండి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్న లక్ష్యంతో అధికారులు సిద్ధం చేసిన పీపీటీని మంత్రి సురేఖకి వీక్షించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.... అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్యశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వన మహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్య వంటి మహనీయుల కుటుంబీకులను సన్మానం చేయాలని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
28.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3





## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం మహా గొప్పది అని అన్నారు.అన్నదానం నా చేతుల మీద ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ప్రముఖులు మంచిగంటి భాస్కర్ గుప్తా,సోమారం సత్య గుప్త, కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా,పోలాడు వెంకటేష్ గుప్తా,నాంపల్లి శ్రీనివాస్ గుప్తా,దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా, తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా,దాచేపల్లి రాజు విజయ్,కాంసెట్టి ప్రభాకర్,గజ్జల భాస్కర్, గోరంటి నరసింహరాజు,మంచి కంటి రమేష్, చెరుకు అశోక్,గట్టు రఘు,రాములు పాల్గొన్నారు.

## నందిపేట్ నూతన గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయాలి

**ఆర్మూర్, విశాలభారతి:**



నందిపేట్ గ్రామపంచాయతీ నూతన భవనానికి రూ.కోటి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ మంగళ వారం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ (సీతక్క) ను కోరారు తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

- డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట, విశాలభారతి:**



పెండింగ్ కేసులపై నేర సమీక్ష సమావేశం నిర్వహించి కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి.ఫోక్సో,గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి అని జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని,దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. మంగళవారం రోజు నారాయణపేట డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్ లింగయ్య మక్తల్,మరికల్,కోస్గి పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకొన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా పోలీసులు సంబంధిత అధికారులతో కలిసి సమన్వయంతో పని చేసి పెండింగ్ కేసులను తగ్గించాలని డీఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని జిల్లాలో ఇప్పటివరకు నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు.ఎస్సీ ఎస్టీ,ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి.లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి.కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి,పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని,ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.మిస్సింగ్ కేసులను త్వరగా చేదించాలని అన్నారు. నేరాల నియంత్రణ కోసం నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,అకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని,అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐలు రామ్ లాల్, సైదులు, ఎస్ఐలు భాగ్యలక్ష్మిరెడ్డి,అశోక్ బాబు, నవీద్, విజయ్ కుమార్, బాలరాజు, స్టేషన్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.




## జీవాలకు ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలి

- కిల్లె గోపాల్ గొర్రె,మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

గొర్రెలు మేకలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ వృత్తిదారుల భవనంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం కొండె శ్రీశైలం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జీవాలకు ఉదయం పూట మందల వద్దనే ప్రభుత్వ వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఉందనే సాకుతో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.గొర్రెల మేకల పెంపకందార్ల సమస్యల పరిష్కారం కోసం జియంపియస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహ,జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, కార్యదర్శి మద్దెపురం రాజు,సీనియర్ నాయకులు చేగూరి నర్సింహ,నారి వెంకటేష్,చలమంద రాజు,రాజేష్, జెనిగల యాదయ్య,నెల్లికంటి జంగయ్య,దుర్గం అయిలయ్య, బాలెం శంకరయ్య,గజ్జి పాండు, బీమనబోయిన బాల రాజు,నారి బాలకృష్ణ,రామస్వామి,బద్దుల లింగయ్య పాల్గొన్నారు.




## కామ్రేడ్ పిడిఎస్యు లింగన్నకు విప్లవ జోహార్లు

**నూతనకల్, విశాలభారతి:**

పిడిఎస్యు విద్యార్థి ఉద్యమంలో సూర్యాపేట జిల్లాలో క్రియాశీలకమైన పాత్ర పోషించి తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించినటువంటి కామ్రేడ్ వీరబోయిన లింగన్న గత కొద్దికాలం నుండి గుండె సమస్యతో, అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.అయిన హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంచి మనస్తత్వం కలిగిన మృదుస్వభావి అందరితో కలిసి పోయి మంచి మిత్రుడు. పి డి ఎస్ యు విద్యార్థి ఉద్యమంలో ప్రధాన కార్యదర్శి గా, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశాడు. అలాంటి లింగన్న చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమైనది. వారి కుటుంబానికి విప్లవ ఉద్యమానికి తీరనిలోటు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, సంతాపాన్ని తెలియజేస్తు నూతనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, పార్టీ సీనియర్ నాయకులు మందడి భూపాల్ రెడ్డి, మాజీ పిడిఎస్ యు నాయకులు గంట కార్తీక్,సురేష్,గుండెబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు



చదువుకునుటకు ఆసక్తి, జ్ఞాపకశక్తి చాలు
కార్పొరేట్ స్కూళ్ళల్లో ర్యాంకులు విజ్ఞానానికి
కొలమానం కాదని గుర్తించండి ..!
విద్యార్థులలో ప్రతిభను వెలుగులోకి
తెచ్చే విధానం కావాలి అని గుర్తించండి..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు పూట పూటకు పరీక్షలు పెట్టి
విద్యార్థులను యంత్రాల్లా తయారు చేస్తూ...
చదువాలి అన్న ఆసక్తి లేకుండా చేస్తున్నాయి..!
సమయస్ఫూర్తిలేని చదువులు మనకెందుకు
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు బండెడు హోమ్ వర్క్ ఇచ్చి
చిన్నారుల చిట్టి మెదడుకు నిద్ర లేకుండా
చేస్తున్నాయి..!
విలువలు నేర్పిన విద్య చిన్నారులకు కావాలి..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు అధునాతన బిల్డింగ్స్
చూపిస్తూ
డాంబికత్వం ప్రదర్శిస్తూ అధిక ఫీజులు
వసూలుచేస్తూ
స్పెషల్ క్లాసులు అంటూ గంటల కొద్దీ పాఠాలు
చెప్తూ
పిల్లల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారు..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు వసూలు చేసే అధిక ఫీజుల
వల్ల
తల్లితండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోయి
పిల్లల భవిష్యత్తు మధ్యలోనే తుంచేస్తున్నారు..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!



**మంజుల పత్తిపాటి**
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్.
చరవాణి 9347042218



## వరదలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు

- 83.40 లక్షల వ్యయంతో కట్టువాగు పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాలభారతి:**

ఇకపై మండలంలో వరదలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మండలంలోని విప్పల సింగారం గ్రామపంయితీ లో విప్పల సింగారం వాటర్ ట్యాంక్ ఆవరణంలో 83.40 లక్షల అంచనా ఖర్చుతో నిర్వహించిన కట్టువాగు పూడికతీత పనులకు మంగళ వారం నాడు ఆయన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి తన చేతులు మీదుగా పూడికతీత పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోయినసారి 2024 ఆగస్టు లో కురిసిన భారీ వర్షాల కారణంగా మణుగూరు మండలం లో వరద ముంపుకి గురై 2000 కుటుంబాలు వరదల వలన ఇల్లు కొట్టకపోయి, గోడలుపడిపోయి, ఇంట్లో సామాన్లు కొట్టుకుపోయిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో మాట్లాడి ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 16,500 రూ నష్టపరిహారం ఇప్పించామని అన్నారు. అదేవిధంగా వరదల కారణంగా సుందరయ్య నగర్ లో ఒక వ్యక్తి మృతి చెందగా అదేవిధంగా అశ్వాపురంలో ఇద్దరు మృతి చెందారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు నష్టపరిహారం మృతిచెందిన 24 గంటల్లో అందజేశామని తెలియజేశారు, వరద ముంపు కి గురై రైతు పొలాలు నష్టపోవడంతో ప్రతి ఎకరానికి 10,000 రూ నష్టపరిహారం అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈసారి వచ్చే వర్షాకాలం దృష్టి సాధించి ముందుగానే పూడికతీత పనులు ప్రారంభించామని, ఇకపై వరదలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు , ప్రభుత్వ అధికారులు, సింగరేణి అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్,మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధ్వని సంస్థకు ఉస్మానియా భూములు ఇవ్వొద్దు

**హైదరాబాద్, విశాలభారతి:**

ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన భూములను అలాగే ప్రొఫెసర్ క్వార్టర్స్ ను ఆది ధ్వని స్వచ్ఛంద సంస్థలకు కేటాయించడాన్ని వెంటనే విరమించుకోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓయూ ఓఎస్డి ప్రొఫెసర్ జితేందర్ నాయక్ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా ఓయూ భూములను, క్వాటర్స్ ను ప్రైవేటు వ్యక్తులకు కేటాయిస్తే విద్యార్థి సంఘాలు ఏకమై వారిని బయటకు పంపించడం జరిగింది. ఓయూ భూములను మిగతా ఇతర ఓయూ ఆస్తులను కాపాడవలసిన అధికారులే ఇలాంటి చర్యలకు పూనుకోవడం వలన యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తులు భవిష్యత్తులో ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యే ప్రమాదం ఉందని, ఇలాంటి చర్యలను విరమించుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు గాదె వెంకట్ బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, హరినాథ్ గోపాల్ దాస్ ఏఐఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు, కాంపాటి వెంకట్ గౌడ్ బీసీ శక్తి రాష్ట్ర అధ్యక్షులు, జిల్లేపల్లి నాగేశ్వరరావు ఇంజనీరింగ్ స్టూడెంట్ జేఏసీ నాయకులు, రాకేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వర్షం.. పలుచోట్ల రోడ్లపై నీరు

- పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం
- తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షా లు
- హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో మోస్తరు వాన
- నేటి నుంచి మూడు రోజుల పాటు వర్షా లు కురిసే అవకాశం
- రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులకు తిప్పలు

**హైదరాబాద్, విశాలభారతి:**

పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మంగళవారం పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తుండగా, హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి వాతావరణం పూర్తిగా మారిపోయింది. నగరంలోని అనేక ప్రాంతాల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది.వివరాల్లోకి వెళితే, సికింద్రాబాద్, అల్వాల్, లింగంపల్లి, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, సూరారం, బోరబండతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో సాయంత్రం నుంచి వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన వర్షం కారణంగా పలు రోడ్లపై నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు గమ్యస్థానాలకు చేరుకోవడానికి కొంత ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్ల ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం కలిగింది.

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
28.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ఘనంగా తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి



ఆర్మూర్ విశాల భారతి.

భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని నందిపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్, పిప్పేర సాయరెడ్డి, దూడ వెంకటేష్, సిలిండర్ లింగం, మదర్ బాయ్, మన్పూర్ భూమేష్, దేవేందర్, కిష్టన్న, యువజన నాయకులు నిఖిల్ పాల్గొన్నారు.





# ఐలాపూర్ గ్రామశివారులో మహిళ హత్య

ఆర్మూర్,విశాలభారతి:

నందిపేట్ మండలం ఐలపూర్ గ్రామ శివారులో షాపూర్ గ్రామానికి చెందిన సదా సుమలత( 41) ను గుర్తుతెలియని దుండగులు హత్య చేసినట్లు స్థానికులు పోలీసులకు మంగళ వారం సమాచారం అందించారు.కుటుంబీకుల కథనం ప్రకారం సుమలత సోమవారం సీహెచ్ కొండూరు గ్రామంలో బంధువుల ఇంట్లో జరిగిన తొట్లే కార్యక్రమానికి వెళ్ళింది. తిరిగి మార్కెట్లో కూరగాయలు కొనుగోలు చేసే సమయంలో గ్రామస్థులకు కనిపించింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి వెతికారు, అయినా ఆచూకీ లభ్యం కాలేదు.

**హత్య చేయడానికి ఏదైనా బలమైన కారణం ఉందా?**

హత్య చేయడానికి ఏదైనా కారణం ఉందా? క్షణికావేశంలో జరిగిందని గ్రామస్తులు జోరుగా చర్చించుకుంటున్నారు.సుమలత ఒంటిపైన, మెడ చుట్టూ గాయాలు ఉండడంతో నిందితుడు హత్య చేసినట్లు వ్యక్తం అవుతుంది. సంఘటన స్థలంలో మద్యం సీసా ఉంది. సుమలతను మార్కెట్ నుండి బైక్ పైన తీసుకొని నిర్మానుష్య ప్రాంతంకు తీసుకువెళ్లి పెనుగులాటలో చేతికి ఉన్న గాజులు పగిలి నవి, కూరగాయలు చిందరవందరగా పడ్డవి. కూరగాయలను ప్రధాన రోడ్డుపైన పడి ఉన్నవి. సుమలత మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తొందరలోనే నిందితులను పట్టుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. సంఘటన స్థలానికి ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, సీఐ శ్రీధర్ రెడ్డి, నందిపేట ఎస్సై చిరంజీవి చేరుకొని పరిశీలించారు. సి సి ఫుటేజ్ లలో క్షుణ్ణంగా పరిశీలించి, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. మృతుని కుమారుడు సంజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.




# పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా ..

- సర్పంచుల అరెస్ట్ ను ఖండించిన రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించాలని అడిగితే అక్రమంగా అరెస్టులు చేయడం భావ్యం కాదని రాయపోల్ మాజీ సర్పంచ్ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం సర్పంచ్ లు ఇచ్చిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి ,తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలకల యాదగిరి ని ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అన్నారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని గత సంవత్సరం నుండి ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని.. తక్షణం తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. కాగా.. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోగా.. తమకు న్యాయం చేయాలంటూ నిరసన తెలిపిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గ్రామ పంచాయతీలకు రావలసిన రూ. 1200 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని వారు తెలిపారు.



## టిజెఎఫ్ రజతోత్సవ శంఖారావం
# విజయవంతం చేయండి

తొర్రూరు, విశాలభారతి:

మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ మండలంలో ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రాంగణం నేటి మధ్యాహ్నం 1 గంటకు ఓ అపురూప ఘట్టానికి వేదికైంది. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ప్రస్థానంలో 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న రజతోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ వేడుకలు రాబోయే ప్రధానోత్సవాల విజయానికి సంకేతాన్నిచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజె, హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ తమదైన శైలిలో ప్రసంగించి, జర్నలిస్టులలో నూతనోత్తేజాన్ని నింపారు. వారి మాటలు, దేశానికి నాలుగో స్తంభమైన పత్రికారంగం విలువను కాపాడుతూ స్ఫూర్తిని రగిలించాయి.

# యథేచ్ఛగా గ్యానమ్ విద్య వ్యాపారం

- గ్యానమ్ అకాడమీ పేరుతో జూనియర్ కాలేజ్ నిర్వహణ
- ఇంటర్ నామ్స్ పాటించకుండా జూనియర్ కాలేజీ ఏర్పాటు
- బిల్డింగ్ రెన్యువేషన్లో ఉండనే కాలేజీ బోర్డు పెట్టి ఫీజుల వసూలు
- ప్రైవేటు కళాశాలకు వత్తాసు పలుకుతున్న హైదరాబాద్ జిల్లా డీఐవో పై చర్యలు శూన్యం







విశాలభారతి,హైదరాబాద్ :

హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలలు రోజురోజుకూ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి.గతంలో పలు కళాశాలల పై వార్తాకథనాలు, ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు మాత్రం తాము ఏం ఎర్రగనట్టు వ్యవహారిస్తున్నారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థి తల్లిదండ్రులను పిండి పిప్పి చేస్తూ ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలలు అక్రమంగా బిల్డింగ్ల మీద బిల్డింగ్ కడుతున్నారు. తాజాగా హైదరాబాద్ లోని గ్యానమ్ అకాడమీ పేరుతో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ రెన్యువేషన్లో ఉన్న ఇంటర్ బోర్డు నామ్స్ పాటించకుండా జూనియర్ కాలేజ్ బోర్డు పెట్టి కాలేజీ ఏర్పాటు చేసి అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తుంది.దీనికి హైదరాబాద్ జిల్లా డీఐవో వత్తాసు పలుకుతుండడం శోచనీయం.

**గ్యానమ్ విద్య వ్యాపారం... అకాడమీ పేరుతో ఘరానా మోసం...**

అకాడమిక్ ల పేరుతో ఒకచోట బ్రాంచీలు ఏర్పాటు చేసి ఇదే అనుమతి మీద మరోచోట యధేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ రెన్యువేషన్లో ఉన్న ఇంటర్ బోర్డు నామ్స్ పాటించకుండా జూనియర్ కాలేజ్ బోర్డు పెట్టి కాలేజీ అకాడమీల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తుంది.ఎంసెట్, నీట్, జేఈఈ, సిఎ,ఎఫ్, క్లాట్ ఆలిమా మరియు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ బ్రోచర్లలో చూపించి తల్లిదండ్రుల మోసం చేస్తూ ఫీజులు దండుకుంటున్నారు.ప్రైవేట్ కాలేజీలు అనుమతులు లేకుండా నడుస్తున్న జిల్లా డిఐవో పట్టించుకోరు.ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా నోటీసులు పంపుతూ ప్రైవేటు కాలేజీలతో కుమ్మక్కై ఫిర్యాదుదారుడికి నోటీసు ఇవ్వకుండా అక్కడ కాలేజీ లేదు అకాడమీ నడుస్తుందని అహంకారపూరిత సమాధానం ఇస్తున్నారు.ఇక్కడ సమాధానం రాకపోవడంతో ఇంటర్ బోర్డు కి వెళ్లి ఫిర్యాదు చేసిన అక్కడ అధికారులు జిల్లా డిఐవో అధికారికి ఫిర్యాదు పంపించాం మాకు రిపోర్ట్ రావాలని పొంతనలేని సమాధానాలు చెప్తూ ఉన్నారు.

అధికారి మాత్రం రిపోర్టు అక్కడ కాలేజీ లేదు అకాడమీ నడుస్తుందని ఇన్స్టిట్యూషన్ నడుస్తుందని తప్పుడు నివేదికలు రాసి ప్రైవేట్ కాలేజీలకు సహకరిస్తున్న ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న ఇంటర్ బోర్డు అధికారులకు మాత్రం కనబడడం లేదు.ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ హైదరాబాద్ జిల్లాలో ఫలితం శూన్యంగా మారింది.తూతూ మంత్రంగా నోటీసులు ఇవ్వడం ప్రైవేట్ కాలేజీలతో కుమ్మక్కై నాలుగేళ్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న డీఐవో ను చూసి చూడనట్టు ఇంటర్ బోర్డు అధికారులు వదిలేయడం ప్రశ్నార్థకంగా మారింది.







**ఇంటర్ బోర్డు డి ఐ వో పై చర్యలు తీసుకోవాలి...**

ప్రైవేటు, కార్పోరేట్ కాలేజీల ఇష్టారాజ్యానికి మద్దతు ఇస్తూ, వారి కనుసన్నల్లో హైదరాబాద్ జిల్లా డి ఐ వో పనిచేస్తున్నారు. ఎన్నో వార్త కథనాలు వచ్చిన, మరెన్నో ఫిర్యాదులు చేసిన ఐ డోంట్ కేర్ అంటూ ప్రైవేటు కాలేజీలకు అండగా నిను ఉన్నానంటూ భరోసాను ఇస్తున్నారు.ఒక అధికారి మూడేళ్లు పదవిలో ఉండాలి కానీ ఇక్కడ జిల్లా డీఐవోలు ఏళ్లు గడుస్తున్న స్థానచలనం కావడం లేదు,వారిలో మార్పు రావడం లేదు.ఇంటర్ బోర్డు సెక్రటరీ అధికారులు మారిన డిఐఓలు మారారు.ఏళ్లుగా తిష్ఠ వేసి ప్రైవేట్ కాలేజీలతో విచ్చలవిడిగా కుమ్మక్కై ఒప్పందాలు చేసుకుంటున్నారు.ఇప్పటికైనా ఇంటర్ బోర్డు అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేటు కాలేజీలకు వత్తాసు పలుకుతున్న డి ఐ వో పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలను, అకాడమీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రైవేటు,కార్పోరేట్ కళాశాలకు అండగా నిలుస్తున్న డి ఐ వో ను, సంబంధిత అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.



# మందకృష్ణకి పద్మ శ్రీ

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు
- ఎంజెఎఫ్ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్

దేవరుప్పల, విశాలభారతి:

నలభై ఏళ్ల ప్రజా సేవా జీవితంలో ముప్పై ఏండ్ల సామాజిక ఉద్యమాన్ని నడిపి, అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత, ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ల ప్రదాత, వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై, తెలంగాణ అమరుల వీరుల కుటుంబాల భరోసై, తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నం మెతుకై, ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు స్వీకరించిన మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం జాతికి దక్కిన గొప్ప గౌరవమని, మాదిగల ఆత్మగౌరవానికి గుర్తింపు అని, దళితుల హక్కుల కోసం, మాదిగ సామాజిక వర్గం ఉద్యమానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంజెఎఫ్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.




## తల్లిదండ్రులను నిలువు దోపిడీ
# చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

- ప్రైవేట్ పాఠశాల ఫీజులు నియంత్రించాలని తహసీల్దార్ అమర్నాథ్ కృష్ణకు వినతి పత్రం

నారాయణపేట, విశాలభారతి:

నిరుపేదలకు 25శాతం ఉచిత విద్య అందించేలా ప్రైవేట్ పాఠశాలలపై యాజమాన్యాలపై ఒత్తిడి తేవాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి. నారాయణపేట్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు,స్కూల్ డ్రెస్సులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్లేగ్రౌండ్ లేకుండా ఫస్ట్ ఫ్లోర్ పై నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అలాగే ఫీజులను నియంత్రించి,నిరుపేదలకు 25% ఉచిత విద్య అందించేలా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఒప్పించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని బీసీ సేన ఆధ్వర్యంలో నారాయణపేట మండల తహసీల్దార్ అమర్నాథ్ కృష్ణకు వినతిపత్రం అందజేసిన బిసి సేన నాయకులు ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య,అసెంబ్లీ అధ్యక్షులు బొడ్డు గణేష్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గూని అశోక్ యాదవ్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
28.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మండలంలో జెడ్పీ సీఈవో ఆకస్మిక పర్యటన

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

మండలంలోని పలు గ్రామాలలో హనుమకొండ జెడ్పీ సీఈవో విద్యాలత మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముల్కనూరు, భీమదేవరపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లో కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణ కోసం స్థలాన్ని పరిశీలించారు. గ్రామాల్లోని వీధుల్లో డ్రైనేజీల పరిశుభ్రత కోసం ఇంకుడు గుంతలను తప్పక ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణ చందర్, సురేందర్, సురేందర్, టెక్నికల్ అసిస్టెంట్లు రవి, లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు కృష్ణ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## భూమి సమస్యలు,తగాదాలు
# చట్టపరిదిలో పరిష్కరించుకోవాలి

- చట్టాన్ని ఉల్లంఘిస్తూ భౌతిక దాడులకు పాల్పడితే జైలు పాలవుతారు
- రైతులు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి
- కె.నరసింహ ఐపిఎస్ఎస్పీ సూర్యాపేట జిల్లా




**సూర్యాపేట, విశాలభారతి:**

వర్షాకాలం సమీపిస్తున్నందున రైతులు వ్యవసాయ పనులు మొదలు పెడుతున్నారు.. ఈ క్రమంలో వ్యవసాయ భూమి హద్దులు, దారి, విస్తీర్ణం, నీటివనరులు లాంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడడంతో పాటు చాలా సందర్భాల్లో ఇవి తీవ్ర సమస్యలు అవుతున్నాయని, చాలా ఫిర్యాదులు నమోదౌతున్నాయని, ఈ క్రమంలో రైతులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, పరస్పరం భౌతిక దాడులకు పూనుకోవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రైతులు సామరస్య ధోరణితో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవడానికి పెద్ద మనుషుల సమక్షంలో సున్నితంగా సమస్యలను పరిశీలించుకోవాలని, లేదా చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అధికారులను ఆశ్రయించాలని, సర్వేల ద్వారా ముందుకు వెళ్ళాలని, రికార్డ్స్ ను పరిశీలించాలని, సివిల్ కోర్టులను ఆశ్రయించాలని సూచించారు. తీవ్రమైన సమస్యల్లో ఉన్న భూముల పైకి కోర్టు ఉత్తర్వులు లేకుండా ఎవరు కూడా వెళ్ళవద్దని, భూమిపై సేద్యంలో ఉన్న ఇతరులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. పంటలు నష్టం చేయడం, హద్దులు చెరపడం లాంటి క్రిమినల్ చర్యలకు పునుకోవద్దని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఒకరికొకరు భౌతిక దాడులకు దిగడం ,వివాదాలు పెట్టుకోవడం వల్ల శాంతిభద్రతల సమస్యలు వస్తాయని తెలిపారు. సివిల్ కోర్టు ఉత్తర్వులైనటువంటి అడ్వకేట్ కమీషన్, బేల్ లిఫ్, కోర్టు ద్వారా పోలీస్ ప్రోటక్షన్ లాంటివి పొందాలన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## నూతన పారిశ్రమలకు
# వేంటనే అనుమతులు మంజూరి చెయాలి

- జిల్లా కలేక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నూతన పరిశ్రమలకోరకు అనుమతులు వెంటనే మంజూరు చెయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తేలిపారు. మంగళవారంనాడు సాయంత్రం కలెక్టర్ మీటింగ్ హాల్ నందు జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ మరియు టి.జి.ఐపాస్ కమిటీ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సీతారామ్ నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల గురించిసమీక్షించడం జరిగింది.అలాగే వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సకాలంలో అనుమతులు జారీ చేయవలసిందిగా కలెక్టర్ సూచించారు. టి పిఆర్ఐడిఈ పధకం కింద్ర 80 వాహనములకు రాయితీ మంజూరు చేయడం జరిగిందని, నిరుద్యోగులకి ఉపాధి కల్పించడానికి డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజి ఓఫ్ తెలంగాణ పధకాన్ని ప్రభుత్వం ప్రారంబించింది. నిరుద్యోగులు డిఈఈటి మొబైల్ అప్ ద్వారా రిజిస్టర్ చేస్కుంటే, రాష్ట్రంలోని ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశం కలుగుతుందని కలేక్టర్ తేలిపారు. జాబ్ అలెర్ట్స్, హెచ్.ఆర్ లతో చాట్, ఇంటర్వ్యూలు వంటి ఉపయోగకరమైన ఫీచర్లను ఉపయోగించుకోవచ్చని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తేజస్ తెలిపారు. ప్రధాన మంత్రి విశ్వ కర్మ పధకం అమలుకు ఉన్న పంచాయతీ సెక్రెటరీ లాగిన్ ఇబ్బంధులను క్లియర్ చేయవలసింధిగా కలేక్టర్ అదేశించారు. ఈ మీటింగులో సి.టి.ఓ. బి. యాదగిరి , ఎల్.డి.ఎం. బాపూజీ , డి.టి.డి.ఓ. కే. శంకర్, ఈ.డి. ఎస్సి కార్పొరేషన్ ఎల్. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## లింగయ్య అకాల మరణం
# ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి తీరని లోటు

- కామ్రేడ్ పి.డి.ఎస్.యు లింగన్నకు విప్లవ జోహార్లు.
- పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి

**సూర్యాపేట,విశాలభారతి:**

విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి, పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి, యువజన ఉద్యమాలకు తీరని నష్టం ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి మాట్లాడుతూ, విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి, పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి, యువజన ఉద్యమాలకు తీరని నష్టం అని, సూర్యాపేట జిల్లా విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో నీకంటూ ఓ పేజీ రాసుకున్నావని, అసమానతలు లేని నూతన సమాజంకై విప్లవోద్యమాన్ని ఉద్రూతలూగించిన జన్ను బాయ్ పుట్టిన గడ్డపైనే జన్మించి కామ్రేడ్ జన్ను స్ఫూర్తితో విప్లవోద్యమం వైపు అడుగులు వేశారని గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడిగా కుల, మత రహిత సమాజం కోసం, దోపిడీ లేని, ఒక మనిషిని మరో మనిషి దోచుకోవడానికి వీలులేని సమాజం కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వామ్యం అయ్యారని, పీడిత ప్రజల విముక్తి పోరులో ఎర్రజెండానే ఏకైక మార్గంగా భావించి నమ్మిన విలువల కోసం పనిచేశారని తెలిపారు. పాలకుల ప్రలోభాలకు తలవంచకుండా ప్రశ్నించే తత్వానికి పదును పెట్టాడనీ, లక్ష్యం పరిపూర్తి కాకుండానే పుట్టెడు సోకాన్ని ఉద్యమ సహచరులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మిగిల్చి నిష్క్రమించావని, అమరుడా ఓ లింగన్న నీఆశయ సాధనకై కడవరకు విప్లవ కమ్యూనిస్టుగా దోపిడి రహిత సమాజంకై ఉద్యమిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మందడి శ్రీధర్, పవన్, మహేష్, నవీన్, వినయ్, రాకేష్,భరత్, ప్రవీణ్, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


కొత్తపేట డివిజన్ కామినేని హాస్పిటల్ ఎదురుగా అక్రమ భారీ వాణిజ్య నిర్మాణం




# కాసులు కొట్టుఅక్రమ షెడ్డు నిర్మాణం చేపట్టు

- అక్రమ షెడ్డు నిర్మాణాలకు సర్కిల్-5 జీహెచ్ఎంసీ అధికారుల వత్తాసు
- ఒక్కో షెడ్డు కు రూ. 2 నుంచి 3 లక్షలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతున్న మొద్దు నిద్ర నటిస్తున్న అధికారులు
- అక్రమ షెడ్ల నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారుల పూర్తి సహాయ సహకారాలు
- కామినేని ఎదురుగా ఓ షెడ్డు నిర్మాణమే ఇందుకు నిదర్శనం
- ఫుడ్ సేఫ్టీ అధికారి పర్మిషన్ ఉన్నట్టేనా?

**ఎల్బీనగర్, విశాలభారతి:**

ఎల్బీనగర్ జోన్ పరిధిలోని జీహెచ్ఎంసీసర్కిల్ 5 అధికారులు అక్రమ షెడ్ల నిర్మాణం విషయంలో మొద్దు నిద్ర నటిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కో షెడ్డు నిర్మాణదారు నుండి రూ.2 నుంచి 3 లక్షల వరకు వస్తువులు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ ముందు వెలసిన షెడ్ అక్రమ నిర్మాణమే ఇందుకు నిదర్శనమని పలువురు వాపోతున్నారు. అక్రమ షెడ్డు నిర్మాణం మొదలైన నాటి నుండి అనేక ఫిర్యాదులు అందిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సత్యభామ చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. షెడ్డు నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణదారులకు కోర్ట్ ఆర్డర్ తెచ్చుకోమని ముడుపుల అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో సదురు అక్రమ నిర్మాణదారులు కోర్టుకు వెళ్ళగా వారం రోజులలో అనుమతులు తీసుకోవాలని ఆర్డర్ జారీ చేసినట్లు సమాచారం. అయితే అక్రమ షెడ్లకు అనుమతులు రావు కాబట్టి ఆగ మేఘాల మీద షెడ్డు నిర్మాణం పూర్తి చేసి సదురు అక్రమ నిర్మాణదారులు దానిని ప్రారంభించడం కూడా జరిగిపోయింది. అంటే దీని వెనక జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంత పకడ్బందీగా పని చేస్తున్నారు అనేది అర్థమవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా పేదలు ఓ చిన్న నిర్మాణం చేపడితే ఆగమేఘాల మీద వెళ్లి కూల్చే అధికారులు లక్షల రూపాయలతో బల్దియా ఆదాయానికి గండి కొడుతూ నిర్మిస్తున్న కమర్షియల్ షెడ్ల జోలికి వెళ్లకపోవడం వెనక ముడుపుల వ్యవహారం స్పష్టంగా అర్థం అవుతుందని స్థానికుల అభిప్రాయపడుతున్నారు.ఈ అక్రమ షెడ్ల నిర్మాణం వల్ల ప్రాపర్టీ టాక్స్ తో పాటుజీహెచ్ఎంసీ ఆదాయానికి భారీ గండి పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులే లంచాల కోసం వాటిని ప్రోత్సహించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిసిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై బల్దియా ఉన్నతాధికారులపై కూడా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సత్యభామ వివరణ కోసం ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో పాటు, ఫోన్ బ్లాక్లిస్టులో పెట్టారు



## ఘనంగా తొలి
# ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

**మునుగోడు,విశాలభారతి:**

భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి. మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న. మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్. మాజీ ఎంపీటీసీ .జిట్టగోని యాదయ్య. మాజీ కో ఆప్షన్ ఎండి అన్వర్ .మాజీ సర్పంచ్ పంతంగి స్వామి. కాంగ్రెస్ నాయకులు పాలకూరి యాదయ్య .కాంగ్రెస్ నాయకులు.బండారి మల్లేష్. కాంగ్రెస్ యువజన నాయకులు జంగిలి నాగరాజు. కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల నర్సింహా. తీగల స్వామి కటుకూరి మహేష్ .వరికుపల వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ షాక్‌తో సూడి గేదె మృతి

**తొర్రూరు, విశాలభారతి:**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కాంటాయపాలెం గ్రామానికి చెందిన కావటి అరవింద్ కు చెందిన సూడి గేదె అజయ్ గ్రామంలో రోజు వారిలాగే మేతకు వెళ్లి సోమవారం అనగా 26మే 2025సాయంత్రం 6 గంటల 30 నిమిషాల సమయం వ్యవధిలో ఇంటికి వస్తున్న క్రమంలో మచ్చ సీతారాములు ఇంటి ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ యొక్క ఎర్త్ వైర్లు ఫెయిల్ కావడంతో సూడి గేదె దాని పక్క నుండి వస్తుండడంతో విద్యుత్ షాకు కు గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గేదె యజమాని అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం మా గేదె 15 లేదా 20 రోజుల్లో ఈనే గేదె అని 1 దాదాపు దాని విలువ 60 నుండి 70 వేల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. అరవింద్ కన్నీరు మున్నేరు అవుతూ మమ్ములను ఆదుకోవాలని విద్యుత్ అధికారులను వేడుకున్నారు.



# విశాలభారతి వార్తకు స్పందన

- టాయిలెట్స్ నిర్మాణం కోసం స్థల పరిశీలన
- జెడ్పి సీఈవో విద్యాలత క్షేత్రస్థాయిలో పరిశీలన
- అంగట్లో అన్నీ ఉన్నాయి.. కానీ..! మహిళల బాధ వర్ణనాతీతం అనే శీర్షికన మార్చి 16 న, విశాలభారతి పత్రికలో ప్రచురితమైనది.




**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ప్రతి శనివారం జరిగే సంతలో "అసౌకర్యాల నడుమ ముల్కనూర్ సంత" "ఆదాయం ఫుల్ సౌకర్యాలు నిల్ " "మహిళల బాధ వర్ణనాతీతం" అనే పేరిట వారసంతలో జరిగే అసౌకర్యాల గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో మార్చి 16, 2025 రోజున విశాల భారతి పత్రిక ఒక కథనం ప్రచురించింది. కొన్ని దశాబ్దాలుగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ శనివారం అంగడిలో ఎలాంటి సౌకర్యాలు లేకపోగా కనీసం టాయిలెట్స్ లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విషయాన్ని క్షేత్రస్థాయిలో విశాలభారతి మండల ప్రతినిధి అధికారుల దృష్టికి వార్తా రూపంలో తీసుకెళ్లారు. అందుకు స్పందించిన అధికారులు మంగళవారం వారసంతలో క్షేత్రస్థాయిలో జెడ్పి సీఈవో విద్యాలత పర్యటించి టాయిలెట్స్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, ప్రజల సౌకర్యార్థం అతి త్వరలో పనులు పూర్తి చేయాలని సూచించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విశాలభారతి పత్రికను మండల ప్రజలు అభినందించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
28.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## సమాధులు కూల్చినవారిపై చర్యలు తీసుకోండి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగ రకలాన్ ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారనాసి అంజయ్య, నిదానకవి జంగయ్య, నిదానకవి రాములు మాట్లాడుతూ.. తమ పూర్వికుల సమాధులు ఫిరోజ్ గూడ సమీపంలో ఉండేవని, ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వాటిని కూల్చివేసిందని, సదరు సంస్థపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు.




## లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులుగా యదా వెంకటేష్ గుప్తా

**ఎల్బీనగర్,విశాలభారతి:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా ఎల్బీనగర్ నియోజకవర్గ సేవాదళ్ జనరల్ సెక్రటరీ పల్లె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులుగా యదా వెంకటేష్ గుప్తా ని నియమించారు. వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నాను. నా పదవికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ స్వామి ముదిరాజ్ సేవాదళ్ నాయకులు యూసుఫ్ లింగస్వామి,జావీద్, అయూబ్ ఖాన్ పాల్గొన్నారు.



## నేటి తరం యువతకు ఆదర్శం రమేష్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కంటి చూపు లేకపోయినా డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ కోర్సులు పూర్తి
- దివ్యాంగుడి కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లుతో పాటు..పెన్షన్ అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి**



కంటి చూపు లేకపోయినా.. అనుకున్న లక్ష్యాన్ని సాధించడమే ధ్యేయంగా.. మొక్కవోని దీక్షతో గ్రాడ్యుయేషన్ తో పాటు మూడు కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన దివ్యాంగుడు రమేష్ జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణానికి చెందిన రమేష్ తొమ్మిదవ తరగతి చదివే సమయంలో కంటి చూపు కోల్పోయాడు. ఉన్నది చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యం నీరుగారిపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక రైల్వే ఉద్యోగి.. మైత్రి క్రికెట్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి రమేష్ పరిస్థితిని తెలుసుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో వెన్నంటి నిలిచారు. పదవ తరగతితో పాటు పటాన్ చెరు పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ చదివేల ప్రోత్సహించి..ఉత్తీర్ణత అయ్యేలా సహకరించారు. రైల్వే డిపార్ట్మెంట్లోని అంద ఉద్యోగుల సహకారంతో వివిధ కంప్యూటర్ కోర్సులు పూర్తిచేసేలా కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో.. దివ్యాంగుల కోటాలో. ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు.. ప్రభుత్వ పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు రమేష్. తన ఉన్నతికి వెన్నంటి నిలుస్తూ సంపూర్ణ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో ఒక లక్ష్యం నిర్దేశించుకోవడం అంటే, మనం సాధించాలనుకున్నది ఏమిటో స్పష్టంగా తెలుసుకోవడమణి.. ఈ అంశంలో రమేష్ కంటి చూపు లేకపోయినా లక్ష్యాన్ని నిర్దేశించుకుని అకుంఠిత దీక్షతో పూర్తి చేశారని అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా శిక్షణ ఇప్పించడంతోపాటు.. తాత్కాలికంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రమేష్ విజయంలో శిక్షకుడిగా సహకారమందించిన మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డిని అభినందించారు.





## ఎన్ సీసీ శిబిరాన్ని ప్రారంభించిన కల్నల్ రమేష్ సరియాల్

- క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని క్యాడెట్లకు సూచన

**పటాన్ చెరు,విశాలభారతి**

సంగారెడ్డిలోని 33 (తెలంగాణ) బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం నిర్వహిస్తున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరాన్ని (సీఏటీసీIII) కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (రుద్రారం) ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ, దీని నిర్వహణ కోసం మంచి వసతులను కల్పించడమే గాక, అద్భుతమైన ఏర్పాట్లు చేసిన గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాడెట్లు కఠినమైన శిక్షణ పొందేందుకు, విలువైన జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక వేదికగా ఇటువంటి శిబిరాలు ఉపకరిస్తాయని కల్నల్ సరియాల్ చెప్పారు. అంకితభావం, క్రమశిక్షణ, స్నేహ స్ఫూర్తితో మెలగాలని క్యాడెట్లకు సూచించారు. వ్యక్తులుగా మాత్రమే కాకుండా, దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇదో మంచి అవకాశంగా అభివర్ణించారు. ప్రతి సవాలునూ స్వీకరించాలని, ప్రతి కార్యక్రమం నుంచి నేర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అభిలషించారు.దేశభక్తి, నిస్వార్థ సేవల ప్రాధాన్యాన్ని క్యాడెట్లకు కల్నల్ సరియాల్ వివరిస్తూ, సూచనలను శ్రద్ధగా పాటించాలని, బాధ్యతలను విస్మరించుకూడదన్నారు. నాయకత్వం, క్రమశిక్షణ వంటివి సేవ చేయడానికి ముందుకు రావడంతో ఆరంభమవుతాయని అన్నారు. శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు. డ్రిల్, శారీరక శిక్షణ (పీటీ), యోగా వంటి రోజువారీ కార్యక్రమాలతో పాటు ఆతిథ్య ఉపన్యాసాలు, సైద్ధాంతిక మాడ్యూళ్లను క్యాడెట్ల సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్టు చెప్పారు. క్యాడెట్లంతా ఒకరితో మరొకరు సంభాషించుకోవాలని, కొత్త స్నేహాలను నిర్మించుకోవాలని, సామూహిక జీవన అనుభవాన్ని గౌరవించాలంటూ కల్నల్ సరియాల్ ప్రోత్సహించారు. జీవితం అనేక సవాళ్లను మన ముందు ఉంచుతుందని, స్థితిస్థాపకత, పరిపక్వత, సమష్టి కృషితో వాటిని అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు.ఈ పది రోజుల శిబిరంలో, తెలంగాణ వ్యాప్తంగా 600 మంది క్యాడెట్లు పాల్గొంటుండగా, వారిలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడానికి, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి, నిర్మాణాత్మక శిక్షణ, కార్యకలాపాల ద్వారా జీవితకాల విలువలను నిర్మించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ శిబిరం కల్పిస్తోంది.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సుబేదార్ మేజర్, అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్లు, తెలంగాణలోని ఎన్ సీసీ 9, 12, 32, 33వ బెటాలియన్ల క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ అపూర్వ సన్నివేశాన్ని కలకాలం గుర్తుంచుకునేలా గ్రూపు ఫోటోతో ఈ కార్యక్రమం ముగిసింది.




## ఉచిత మజ్జిగ,పండ్లు పంపిణీ చేయడం అభినందనీయం


- ఆల్విన్ కాలనీ కార్పోరేటర్ రోడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి,విశాలభారతి:**

వేసవి కాలం సందర్భంగా భాగ్యనగర్ కాలనీలో కూకట్ పల్లి ఆంధ్రప్రభ విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్ వారి కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత నెల రోజులుగా వారి అమ్మా నాన్న దాసరి శ్రీనివాస్ రావు మైనేని ప్రసన్న ల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు. మంగళవారంతో 30 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మజ్జిగ,అరటి పండ్లును పంచిపెట్టారు.వారితోపాటు పిఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్, కాశీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కాలనీవాసులు,వ్యాపార సముదాయంలో పనిచేసేవారు ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ప్రతి రోజు 700 నుంచి 900 వందల మంది వరకు మజ్జిగను సేవిస్తున్నారు.ఈ సందర్భంగా దొడ్ల వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రయాణికులు మజ్జిగ సేవించి ఉపశమనం పొందుతున్నారని "మానవ సేవే మాధవ సేవ" మానవత దృక్పదంతో వేసవి పొడవునా మజ్జిగ పంపిణీ చేస్తున్న రాహుల్ ప్రదీప్ ను వారి స్నేహితులు తెల్ల హరికృష్ణ, బుల్లెట్ రవి, రాకేష్, టెన్ టీవీ హరి, అర్జున్, రవీందర్, సదా మహేష్, ప్రవీణ్ కుమార్ నేత,మారుతి, అనిల్, శంకరయ్య లను ఈ సందర్భంగా అభినందించారు.

**భారతదేశ మొదటి ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసం నివాళులు అర్పించలేదు. కాగా దేశవ్యాప్తంగా నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తే, భీమదేవరపల్లి మండలంలో కనీసం ఎక్కడ కూడా కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించలేదు. దాదాపు 10 సంవత్సరాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. కానీ ప్రథమ ప్రధాని వర్ధంతి మరిచిపోవడం శోచనీయం.**

**విశాలభారతి,చిగురుమామిడి:**






## ఆలయానికి హనుమాన్ భక్త బృందం స్వాముల విరాళం

**కూకట్ పల్లి,విశాలభారతి:**

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో మండల, అర్ధమండల, పాము మండల హనుమాన్ దీక్షలు పాటించిన హనుమాన్ భక్త బృందం స్వాములు ఆలయ అభివృద్ధి కోసం 18,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలోని కమిటీ హాల్ లో స్వాములు దీక్ష చేసుకునేందుకు అన్ని వసతులను కల్పిస్తూ సహకరిస్తున్న బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్,ఆలయ కమిటీ సభ్యులు,ఇతర నేతలకు స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం 18 వేల రూపాయల నగదును బస్తీ వెల్ఫేర్ సమక్షంలో ఆలయ కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టే స్వాములు ఆలయ అభివృద్ధి లో భాగస్వామ్యం పంచుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పేర్ని ధర్మారావు,బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ సభ్యులు హనుమంత రెడ్డి, శంకర్ రెడ్డి , తాటి కిరణ్ కుమార్ లతో పాటుగా హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.



## పేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్యాపేట,విశాలభారతి:**

గండూరి జానకమ్మ మెమోరియల్ గౌట్ హై స్కూల్ 20092010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆ రోజుల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.క్రమశిక్షణకు మారుపేరుగా మార్చిన ప్రతి గురువుకు పేరుపేరునా శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. తరగతిగదిలో ఆడిన ఆట పాటలు,ఆకతాయితనంతో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకొని సరదాగా మాట్లాడుకున్నారు. ఇక్కడే పుట్టి ఎక్కడెక్కడో స్థిరపడిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగాపలకరించుకున్నారు. కష్టం వస్తే తోబుట్టువులాగా మేమున్నామని భరోసా ఇచ్చారు. ఒకరినొకరు కన్నీళ్లు పెట్టుకున్నారు. అందరూ కలిసి ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. దీపక్ రెడ్డి, వెంకటరామ నరసయ్య , శ్రావణ్ కుమార్, అంజయ్య, నరహరి, పద్మ, రాములు, శివలింగయ్య, సంజీవరెడ్డి, శ్రీను. పూర్వ విద్యార్థులు డి. మహేష్, ఎస్కే నసీరుద్దీన్ బాబా, సి.హెచ్ సాయి, పవన్, సందీప్, స్వాతి, శాంతి,జ్యోతి నాగజ్యోతి,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

cinema updates



## అదృష్టానికే అదృష్టవంతురాలు

హీరోయిన్ గా సక్సెస్ అవ్వాలంటే అందం..అభినయం ట్యాలెంట్ తో పాటు అదృష్టం కూడా కలిసి రావాలి. అప్పుడే అది సాధ్యమవుతుంది. అందమైన భామలంతా హీరోయిన్లు కాలేరు. ప్రతిభ ఒక్కటే ఉన్నా సాధ్యం కాదు. ఆ రెండింటితో పాటు అదృష్టం కూడా తోడైతేనే సాధ్యమవుతుంది. కానీ కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ మాత్రం అదృష్టానికి అదృష్టవంతురాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడు `సప్తసా గరాలు దాటి` అనే కన్నడ చిత్రంతో తెలుగు నాట పరిచయమైన సంగతి తెలిసిందే. తొలి సినిమా తో ఇక్కడ మంచి పేరు తీసుకొచ్చింది. అమ్మడికి ఈ సినిమాలో అవకాశం ఎంత ఈజీగా వచ్చిందో తెలిస్తే షాక్ అవుతారు. అవును ఈ విషయంలో తానెంతో లక్కీ అని రుక్మిణీ చెప్పుకొచ్చింది. ఆ సినిమా డైరెక్టర్ ఇచ్చిన ప్రకటన పేపర్లో చూసి అతడి నెంబర్ కు ఒక్క మేసేజ్ పెట్టిందట. అనుమతి ఇస్తే ఆడిషన్ లో పాల్గొంటాను అని ఆ మెసేజ్ లో ఉంది. నటనలో తను అభినువాన్ని అందులో జోడించింది. సరే రండి అని రిప్లై ఇచ్చారుట. ఆ మేసేజ్ డైరెక్టర్ చూడకపోయి ఉంటే ఆ ఛాన్స్ తనకు వచ్చేది కాదని...దీన్నే అదృష్టం అంటారని పేర్కొంది. కాబట్టి ఎంత కష్టపడినా సరే ఆవగింజంత అదృష్టం కూడా కలిసొస్తేనే గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం రుక్మిణీ వసంత్ ఏకంగా పాన్ ఇండియా ఛాన్సులే అందుకుంటుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన `డ్రాగన్` లో నటిస్తోంది. కన్నడ బ్యూటీ కావడంతో ప్రశాంత్ నీల్ మరో ఆలోచన లేకుండా రుక్మిణీని తీసుకున్నాడు. అలాగే మురగదాస్ దర్శకత్వం వహిస్తోన్న `మదరాసి`లోనూ ఈ భామే హీరోయిన్. విజయ్ సేతుపతికి జోడీగా `ఏస్` అనే చిత్రంలోనూ నటిస్తోంది. ఇలా ఇన్ని ఛాన్సులు వచ్చాయంటే కారణం తొలి సినిమాతో తానేంటో ప్రూవ్ చేసుకోవడంతోనే సాధ్యమైంది. ఇక్కడ ట్యాలెంట్ వర్కౌట్ అయింది.



## జాన్వీ కోలీవుడ్ డెబ్యూ ఆ హీరోతోనా?

జాన్వీ కపూర్ కోలీవుడ్ డెబ్యూ ప్రయత్నాలు మొదలు పెట్టిందా? చెల్లెలు ఖుషీ కపూర్ కంటే ముందుగానే అక్క లాంచ్ అవుతుందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ప్రస్తుతం జాన్వీ బాలీవుడ్...టాలీవుడ్ కెరీర్ దేదీ ప్యమా నాంగా సాగిపోతుంది. రెండు భాషల్లోనూ బిజీ నాయికగా కొనసాగుతుంది. `దేవర` చిత్రంతో పాన్ ఇండియాలోనూ పరిచయమైంది. ప్రస్తుతం రామ్ చరణ్ కి జోడీగా పెద్దిలో నటిస్తుంది.ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో జాన్వీ పెర్పార్మెన్స్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి నెలకొంది. జాన్వీ నేడు ఇంత బిజీ అయిందంటే అందుకు కారణం డాడ్ బోనీకపూర్ ప్లానింగ్. తండ్రి సూచనలు.. సలహాలు పాటిస్తూనే ఈ దశకే చేరుకుంది. అయితే కోలీవుడ్ లో మాత్రం ఇంకా లాంచ్ అవ్వలేదు. తొలుత అక్కడే లాంచ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో రెండవ కుమార్తె నైనా తమిళ్ లో లాంచ్ చేసి... టాలీవుడ్ తో బ్యాలెన్స్ చేయాలని బోణీ కపూర్ భావించారు. కానీ అంతకంటే ముందే జాన్వీ లాంచ్ అయ్యేలా కనిపిస్తోంది. ఇటీవలే బోణీ కపూర్ చెన్నైలో ధనుష్ తో భేటీ అయినట్లు సమాచారం. దీనిలో భాగంగా జాన్వీ కపూర్ డెబ్యూ విషయంలో ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. అదే నిజమైతే ధనుష్ 57వ చిత్రంతోనే జాన్వీ లాంచ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ చిత్రాన్ని ధనుష్ స్వీయా దర్శకత్వంలో ప్లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం ధనుష్ `ఇడ్లీకడై` చిత్రీకరణ పూర్తి చేసి రిలీజ్ పనుల్లో ఉన్నాడు. ఈ చిత్రాన్ని ఆయనే స్వీయా దర్శకత్వంలో నిర్మిస్తున్నాడు. బాలీవుడ్ లో `తేరే ఇష్క్ మే`లో నటిస్తున్నాడు. ఈ రెండు చిత్రాల అనంతరం ధనుష్ 56వ చిత్రం మారిసెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతుంది. అనంతరం 57వ చిత్రం పనుల్లో ధనుష్ బిజీ అవుతాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.